

కె. విజయ కుమార్ సమర్పించు

శ్రీ విజయలక్ష్మి పిక్చర్స్ వారి

సరస్వతీ శపథం

ఈస్ట్మన్ కలర్

దర్శకత్వం: ఏ.పి.నాగరాజన్ సంగీతం: మహాదేవన్ మాటలు-పాటలు: ఆరుద్ర

సరస్వతీ శపథం

కథా సంగ్రహం

సత్యలోకం సకల శోభలతో విరాజిల్లుతోంది. శారదా మాత (సరస్వతీదేవి) అతి పవిత్రంగా గోమాతకు తన పూజ లర్పిస్తూ కొలుస్తూంది. హద్దులు దాటిన ఆ సంరంభంలో, సకలదేవ గణాలు పాలు పంచుకొన్నారు. అదే సమయానికి, నారదుడు ప్రవేశించి బ్రహ్మలోక మానాడు, సర్వసంపత్సమేతంగా లక్ష్మి వర ప్రసాదలబ్ధమై తనరారుతూందని ప్రశంసిస్తాడు. ఆ మాటకు సరస్వతికి ఈర్ష్య కలిగి లోకంలో విద్య గొప్పదా? విత్తం గొప్పదా? అని ప్రశ్నిస్తుంది. నారదుడు విత్తమే నంటాడు. బ్రహ్మకూడా నారద వాక్కులను బలపరుస్తాడు. దానికిసరస్వతి మండి పడి – "ఎన్నటికీకాదు. కాదని త్వరలో నేనే ఋజువు చేస్తాను. భూలోకంలో అమాయకుడైన ఒక మూగవానికి వాక్కుయిచ్చి విద్య యిచ్చి, సంపదలతో తులతూగే కోటీశ్వరులంతా వానికి బానిస లయ్యేలా చేస్తాను" అంటూ శపథం చేస్తుంది.

లక్ష్మి నారాయణులు వైకుంఠంలో కేళీ విలాసాలలో తేలి వుండగా, నారదుడు వెళ్ళి సరస్వతీ శపథాన్ని తెలియ చేయును. లక్ష్మి ఆగ్రహావేశాలతో "అలా ఎన్నటికీ జరగనేరదు. విద్యకంటే విత్తమే అధికమని నేను నిరూపిస్తాను. అతిత్వరలో నేనొక భిక్షుకురాలికి, సకలైశ్వర్యాలిచ్చి, రాణిని చేసి విద్యాప్రౌఢిగల, మహా విద్వాంసులు సైతం ఆమె క్రింద భృత్యులుగా, ఆమెను కొనియాడే వారిలా చేస్తాను. అంటూ ప్రతిజ్ఞచేసి భూలోకమున కేగును.

కలహ భోజనుడైన నారదు డంతటితో సంతుష్టి చెందక కైలాసానికి వెళ్ళి పరమేశ్వరునితో లీలా వినోదాలలో నుండే పార్వతిని సంద

ర్శించి రమా శారదల భీషణ ప్రతిజ్ఞలు తెలియ చేస్తాడు. శక్తి స్వరూపిణి అయిన పార్వతి కోపోద్దీపితురాలై "నారదా" వీరత్వ మన్నది (శక్తి) ఈ లోకంలో విద్య కంటెనూ, విత్తం కంటెనూ అధికమైంది. ఇప్పుడు నేను భూలోకమున కేగి ఒక పిరికి వానికి అఖండ వీర పరాక్రమాలు యిచ్చి వాడి శక్తి సామర్థ్యాలకూ, విత్తంతో కులికే శ్రీమంతులూ, విద్యతో నిండిన పండితులూ తలవంచి ప్రణామం చేసేలా చేస్తాను. అప్పుడైనా లోకాల కర్థమౌతుంది నా ప్రాభవం, అంటూ వెళుతుంది.

భూలోకంలో సదానందం ఒక పూజారి అతని బిడ్డ విద్యాపతి. మూగవాడు. మంచివాడు. తల్లిలేని వాడు. రాజ ప్రాసాదంలోవున్న ఉద్యాన వనంలో పూలు కోసేడనే నేరానికి విద్యాపతిని రాజభటులు చిత్రహింసచేసి పంపుతారు. గాయాలతో యింటికి వచ్చిన కొడుకును చూసి సదానందం ఎంతోబాధ పడతాడు. ఎప్పటిలాగనే తండ్రిఆలయానికిపోగానే విద్యాపతి సరస్వతి విగ్రహం ముందు మోకరిల్లి తన మూగ బాధ నివేదించుకుంటాడు. తన ప్రతిభ ప్రదర్శించే అవకాశం, ఎదురుచూసే సరస్వతి విద్యాపతికి వాక్కు, వాక్కుతోపాటు విద్యాప్రావీణ్యంప్రసాదిస్తుంది. విద్యాపతి మరుక్షణమే ఆశుక వితతో శారదను ప్రశంసిస్తాడు.

ఆ దేశపు రాజు చావు బ్రతుకుల్లో వున్నాడు. తనకు వారసులు లేనందున తన మరణానంతరం రాజ్యాధిపతిగా రాబోయే వ్యక్తిని కళ్ళారా చూడాలనంటాడు. అందువల్ల పట్టపు ఏనుగుకు మాలయిచ్చి నగర వీధులలోకి పంపుతారు. నగరవీధిలో బిచ్చమెత్తుకునే, భిక్షుకురాలిపై శ్రీమహాలక్ష్మి కరుణిస్తుంది. ఆ వరప్రసాదం వల్ల ఏనుగు ఆమె మెడలో మాల వేస్తుంది. కానీ, యీలోగానే రాజు దివంగతు డవుతాడు. సర్వాంబిక మహారాణిగా పట్టాభిషిక్తురా లవుతుంది. ఆ సమయంలో జరిగిన వినోదాలలో ఆస్థాన మల్లుడు తన ప్రతాపాన్ని ప్రదర్శిస్తాడు. అతన్ని గెలిచే వారెవరూ లేరా అంటాడు అక్కడిపెద్ద. చూడ్డానికి వచ్చిన జనం వేళాకోళంగా ఒక పిరికి దద్దమ్మను రంగంలోనికి తోస్తారు. తన శపథాన్ని నిర్వర్తించాలని ఎదురుచూసే పార్వతి ఆ పిరికి వానికి అపూర్వ ధైర్య పరాక్రమాలు కలిగిస్తుంది. అందరి కళ్ళకూ ఆశ్చ

ర్యంగా, ఆ పిరికివాడు మహా సాహసుడై, ఆస్థాన మల్లుణ్ణి ఓడించి తానే ఆస్థాన మల్లుని స్థానం పొందుతాడు.

ఆలయంలో విద్యాపతి తన కవితాగానంతో దేవుని ప్రార్థిస్తుండగా రాణి రావడం జరుగుతుంది. అతడు తన కవితావేశంలో వుండి రాణి రాకను గుర్తించడు. రాణి తనను ప్రస్తుతిస్తూ కవితనల్లమని విద్యాపతిని శాసిస్తుంది. అతడు కవితా నిరంకుశంతో నిరాకరిసాడు. రాణి మండి పడుతుంది. రాణి ఆ కోపావేశంలో గుర్రపుస్వారీ చేస్తూండగా గుర్రాలు పగ్గాలుతప్పి పరుగు లంఘించుకుంటాయి. రాణి అశ్వాల్ని ఆపలేక పోతుంది. రక్షించమని కేకవేస్తుంది. సమయానికి వీరమల్లుడు వచ్చి ఆమెను రక్షించి ఆమె సంతోషానికీ, అభిమానానికి పాత్రుడౌతాడు. వీరమల్లుని తన సేనాధిపతిగా చేసి విద్యాపతినికూడా తన ఆస్థాన కవిగా పెట్టుకోవాలని రాణి నిర్ణయిస్తుంది. నిండు కొలువులో రాణి మాటను నిరాకరిస్తాడు విద్యాపతి. దైవాన్ని ప్రశంసించే నోటితో మానవాధము లను స్తుతించ లేనంటాడు. రాణి ఆజ్ఞలనుకూడా అధిగమించి లేనిపోని స్వాతంత్ర్యం తీసుకొని, వీరమల్లుడు విద్యాపతికి కారాగారశిక్ష విధిస్తాడు. ఆ రాత్రి చెరదగ్గరకు వెళ్ళి రాణి విద్యాపతితో తన కోరికను తెలియ జేస్తుంది. ఎంతటి కఠినశిక్ష వేసినాసరే తనమాట మార్చుకోలే నంటాడు విద్యాపతి. ఒక బంధితుని వద్దకు మహారాణి ఒంటరిగా వెళ్ళరాదని తన యిష్టానికి వ్యతిరేకంగా రాణి నడవ కూడదని శాసిస్తాడు వీరమల్లుడు. విద్యకు నిలయమైన విద్యాపతిని రాణి బంధించింది.

కలిమికి నెలవైన రాణిని శౌర్యానికి రూపమైన వీరమల్లుడు తన శాసనంలో యిముడ్చుకొనెను. ఈ ముప్పురను లక్ష్మి, సరస్వతి, పార్వతులు తిలకిస్తూనే వున్నారు. లక్ష్మి సరస్వతుల శక్తులను పార్వతి ఓడిస్తుందా ? లేక యీ ముగ్గురిలోనూ ఎవరు యితరులను జయిస్తారు ? విద్యా ! విత్తమా ! వీరత్వమా ! ఏది లోకంలో అధికం ? యీ ప్రశ్నకు సరైన సమాధానం మీరు వెండి తెరపైనే చూడండి !

పాటలు

పాట నెం. 1

రచన : ఆరుద్ర — పాడినవారు : సుశీల

సాకీ ; కళలన్ని విలసిల్లు - కాంతుల వెదజల్లు
సంగీత సాహిత్య సంపదల పుట్టిల్లు
తల్లి భారతి మమ్ము ప్రోచుగాత
చల్లగా వెలసి వరముల నిచ్చి మెచ్చుగాత...
గోమాతా, సకల కులమాతా -
కులవనితల సతులందెడు గుణమాతా
భువనమ్ముల స్తుతిపొందెడు శుభచరితా... విమలగోమాతా..
పాలొసగు కలిమిగా తల్లి లాగ - ప్రియమగు రూపున పిల్లలాగ
కరుణా భరితగా గంగ లాగ - కన్నులకు కనిపించెడు జీవధారా
...విమలగోమాతా...

కరగబోని మనసుకూడ కరుగును - విను
కనుగొనగా సంతసము కలుగును -
ప్రజకాచెడు విధి నీలో వసించు - నిన్ను
మది నమ్మిన చిరస్వప్నం ఫలించు...
జగన్మాతా ! పరంజ్యోతీ !!
జనయిత్రీ ! ఘననేత్రీ !!
గుణదాయిని ! శుభదాయిని !!
సుఖదాయిని సురదాక్షి !!
లోకాలను .. కరుణించు
లోటు దీర్చి పాలించు ....

శ్లోకం:

రచన : ఆరుద్ర — పాడినవారు : కోంవ్

హరిః ఓం నమోనారాయణాయ నమః
పలుయేండ్లు .. పలుయేండ్లు ....
నలువేల వేనేండ్లు - పలుకోటి నూఱేండ్లకున్
అది మల్లురను గెలుచు మణివర్ణాన్ -
చరణాల సిరికి తిరురక్షా !!

పాట నెం. 2

రచన : ఆరుద్ర　　　　పాడినవారు ; ఘంటసాల

విద్యయా ! విత్తమా ! వీరమా !
తల్లియా ! తండ్రియా ! దైవమా !
ఒక్కొక్కరు వేరొకరి వోడింతురా – ఇందు
ఎక్కువలు తక్కువలు విభజింతురా ?
కవిరాజు శ్లోకములు ఇల్లునింపవే – సొమ్ము
కలవార్ని లోకములు భూషింపవే . .
కవిరాజు భువిరాజు బలవంతులా – వీరం
కనలేని మనుగడలు వర్ధిల్లునా . . ?　　॥విద్యయా॥

పండితులు చదువేమి సభకెక్కునా . . గొప్ప
మండితుల సిరికీర్తి ప్రభవియనా . . ?
పండితును మండితును ఎవరైనను – బలం
ప్రకటియ వీరునకు సరితూగునా . . ?　　॥విద్యయా॥

ఒకచోట ఉండేది చదువేకదా , ఇల
ఒకయింట ఉండని సొమ్మేకదా ?

ఒకనాడు ఉడిగేది బలమేకదా ? మూడు
ఒక యెడల ఉన్న ఘనమేకదా . . ?　　॥విద్యయా॥
భోగాల మురిపించు చిరభాగ్యమా – సర్వ
భవనాలు పూజించు విజ్ఞానమా . .
ఓటమి పొందనట్టి మహద్వీర్యమా . . మూడు
ఒకచోట జోడించ విధి శక్యమా . . ?　　॥విద్యయా॥

పాట నెం. 3

రచన : ఆరుద్ర　　　　పాడినవారు : సుశీల

ఆలించి పేదల్ని పాలించవమ్మా – నన్ను
లాలించి వెన్నెలలే వెదజల్లవమ్మా –

చీకట్లవార్ధియందు – గతిలేదమ్మా, నా – జీవితాన అంతులేని
వేదనలమ్మా　　॥ఆలించి॥

పక్షులకో గూడుగలదే – పశువైతే శాలగలదే
మానవుల జాతికే దుఃఖాలమ్మా –
అమ్మా ... లక్ష్మమ్మా ...
వెతలు, బాపి ప్రాణాలే... వెలిగింపమ్మా　　॥ఆలించి॥

బిచ్చం, పాయసం, ప్రతిమెతుకే పరవాన్నం ....
తల్లివై మాధాకబళం – పడవేయమ్మా –
అమ్మా, ...లక్ష్మమ్మా ....
నీవే .... నీడై .... ఆదరించి .... నిలబెట్టమ్మా . ,　　॥ఆలించి॥

5

రచన : ఆరుద్ర　　　　పాడినవారు : సుశీల

సాకి॥ కలడు కలండనెడువాడు–కాపురముండేది ఎచట? కనబడునది ఎచట?
దేవుని గృహమది ఎచట? అది ఇచట? వేరెచట?
తలగని జ్ఞానం తెరిచిన హృదయం – నిలచెడివెచటో అచట . .॥దేవుని॥

భోగము పొంగము చెగినగెడు హృదయం బొంకులె పెరిగ కాడు
రాగం నాదం అలరెడు హృదయం దేవుడి తిరిగెడు పెరడు. . ॥దేవుని॥

మెరిసే నగలూ – ఆడంబరములూ .. దేవుని మక్కువకాదే
అచటో కన్ను ఇచటో కన్ను – ఆలయ విధమే కావె
అలలై కలలై కవితల తరలే – పలుకులే దేవుని చోటు
ఇదియే దైవం అనునది తెలిసిన – ఎన్నడు వుండదులోటు – దైవం
ఎన్నడు వుంచడు లోటు ..　　॥దేవుని॥

సత్కథ కలవారచట .. దైవం అచటే ధర్మము కలవారెచట . .
దైవం అచటే
పేరిమి గలవారెచట .. దైవం అచటే .. ప్రేమలమనువారెచట ..
దైవం అచటే . .

పాట నెం. 6

రచన: ఆరుద్ర పాడినవారు: సుశీల

కువకువలాడును అందాలే – కోటికి పడగలు పై భోగాలే
లోకం నాముందే పాడు సుమా – లోకేశ్వరి నేననుచు చాలు సుమా
పున్నమి నా ప్రతిభై వెలుగు సుమా– భువిని జయఘోషే పలుకుసుమా
॥కువకువ॥

పాలకులు పలు పాలితులు – నా కనుమూసి తెరచిన సభ నిండు
నా దివ్యకీర్తియే నినంచు – నేనుండు చోటే సిరి మించు ॥కువకువ॥
నాడును నగరము నాలుగు బలములు –
నవరత్న భవనములు నా వశమే –
కోరెడు రాజ్యాలు పెరిగెడు భోగములు –
కొలిసెడు భువనాలు నా వశమే ॥కువకువ॥

పాట నెం. 7

రచన: ఆరుద్ర పాడినవారు: ఘంటసాల

రాణి, మహారాణి! రాశిగల రాణి!!
వింతవింత పంతమందు శాంతిలేని రాణి!!
నిన్నవరకు వీధియందె నిలచినట్టి రాణి!
విన్న పడ్డ పాట్లు మదిని తలచనట్టి రాణి!
దండ పట్టపేన్గు వేయ దశపట్టిన రాణి!
కీలుబొమ్మవోలె వచ్చి కొలువుసేయు రాణి!! ॥రాణి॥
దేహమంత పసిడి వజ్ర భూషణాలు దాల్చి
తెలివియున్న పండితునితో పోరంగ వచ్చె
పొంగిపొరలు కలిమిచేత బుద్ధి మునిగినంత
పుణ్య పురుష కవితతోడ పోరగ వచ్చె ॥రాణి॥
కవిరాణుల భువిరాణులు ఓడుకొట్టుటుందా
సరస్వతిని సంపదలే గెలుచుకొనుట వుందా
దివ్యమైన బుధవరులకు చెలియూ ఒక పెరడు
తెలివిలేని రాణులకో సిరులే ఉక్రిత్రాడు ॥రాణి॥

కె. విజయకుమార్ సమర్పించు
శ్రీ విజయలక్ష్మి పిక్చర్సు వారి

సరస్వతీ శపథం

నటీనటులు:

శివాజీగణేశన్	:	నారద / విద్యాపతి
హరనాథ్	:	శివుడు
ప్రభాకర్ రెడ్డి	:	బ్రహ్మ
నాగయ్య	:	సదానందం
శివకుమార్	:	విష్ణు
జెమినీగణేశ్	:	వీరమల్లుడు
నాగేష్	:	గోవింద్
సావిత్రి	:	సరస్వతి
దేవిక	:	లక్ష్మి
పద్మిని	:	శక్తి(పార్వతి)
K.R. విజయ	:	రాణి
మనోరమ	:	మల్లి

మాటలు, పాటలు :	ఆరుద్ర
సంగీతం :	కె. వి. మహదేవన్, పుగళంది
కెమేరా :	కె. యస్. ప్రసాద్
కూర్పు :	ఇ. వి. షణ్ముగం
ప్రొడక్షన్ :	రామారావ్
సౌండ్ :	కణ్ణన్
స్టూడియో :	రేవతి
ప్రొడ్యూసర్ :	కె. విజయకుమార్
స్క్రిప్ట్ ప్లే, దర్శకత్వం :	ఎ. పి. నాగరాజన్

Processed at GEMINI STUDIO LABORATORIES

డిస్ట్రిబ్యూటర్సు :

ఆంధ్ర	:	మహాలక్ష్మి
నైజాం	:	జగత్ పిక్చర్సు
సీడెడ్	:	శ్రీశైల్ పిక్చర్సు

'స్వతంత్ర', విజయవాడ - 4.

త్వరలో విడుదల

విజయ సారథి ప్రొడక్షన్స్ వారి

వీరపూజ



డైరెక్షన్: సంగీతం:

ఆమంచర్ల శేషగిరిరావు. ఘంటసాల

నటీనటులు:

కాంతారావు, కాంచన, రేలంగి, నాగయ్య, లింగమూర్తి,
జి. వరలక్ష్మి, బాలకృష్ణ, వాణిశ్రీ వగైరా

—మహాలక్ష్మి రిలీజు